గడువులోగా సర్వే పూర్తి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

వనపర్తి టౌన్, అక్టోబర్ 29 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్ణీత సమయంలో పూర్తి చేయించాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణ, విధి విధానాలపై మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు అవగాహన కల్పించారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్ డ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. శాసనసభ తీర్మాణం మేరకు రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ, బీసీ , ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను మెరుగుపర్చడానికి సమగ్ర ఇంటింటి సర్వే చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మాట్లాడుతూ.. నవంబర్ 6 నుంచి 18 వరకు సర్వే చేసేం దుకు గడువు ఉంటుందని, సర్వేకు ఆధార్, రేషన్‌కార్డు, ధరణి పాస్‌బుక్ సిద్ధంగా ఉంచుకునేలా టాం టాం వేయించాలని సూచించారు.

సర్వేకు ఏర్పాట్లు చేయాలి

గద్వాల, అక్టోబర్ 29 : సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు మంగళవారం అవగాహన కల్పించారు. జిల్లా ప్రత్యేకాధికారులు, మండల ప్రత్యేకాధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు భాగ స్వాములు కావాలని సూచించారు. మంగళవారం మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ పొందుతున్న అధికారులు బుధవారం నుంచి మండల స్థాయిలో సర్వే నిర్వహించి అందరికీ శిక్షణ అందించాలన్నారు.

ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వాలి

మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్, అక్టోబర్ 29 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతి ఎన్యుమరేటర్‌కు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణపై మంగళవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలకు మాస్టర్ ట్రైనర్లు సర్వే ఏ విధంగా చేయాలి, ఎన్యుమ డేటర్ల బాధ్యతలపై అవగాహన కల్పించారు. 150 కుటుంబాలకు ఒక బ్లాక్ కేటాయించి సర్వే బాధ్యతలు అప్పగించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, వెంకటేశ్వర్లు, మాస్టర్ ట్రైనర్ భూపాలరెడ్డి, జెడ్పీ సీఈవో యాదయ్య, ఆర్డీవో సుబ్రమణ్యం, తాసీల్దార్ రమేశ్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

డ్రోన్‌సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 29 : వైద్య సేవలను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సంతోష్ వైద్యాధికారులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో వైద్యాధికారులతో మాతృ మరణాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ధరూర్ మండలం ఉప్పేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంభవించిన మాతృమరణాలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప్పేర్ వైద్యాధికారికి షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. రక్తహీనత, రవాణా సదుపాయం లేకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందట్లు వైద్యులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. హైరిస్క్ కేసులను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఉన్నత దవఖానలకు రెఫర్ చేయాలని సూచించారు. వైద్యాధికారుల నియామకాలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏఎన్ఎం, అంగన్‌వాడీలు గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ వహించి పౌష్టికాహారంతోపాటు ఆరోగ్యంపై సూచనలు, సలహాలు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, వైద్యాధికారులు ప్రసన్నరాణి, దమయంతి పాల్గొన్నారు.

డ్రోన్ సర్వేతో మాస్టర్ ప్లాన్..

గద్వాల మున్సిపాలిటీ పరిధిలో డ్రోన్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ చెప్పారు. మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో డీటీసీపీ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్‌ను మున్సిపల్ చైర్మన్ కేశవులు సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి పూజలు చేసి ప్రారంభించారు. భవిష్యత్ తరాలకు డిజిటల్ వ్యవస్థ అందుబాటులో ఉంచడమే ప్రధాన లక్ష్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకంలో భాగంగా జీఐఎస్ ఆధారిత ప్రణాళిక కోసం ఎంపికైన తెలంగాణలోని 20 మున్సిపాలిటీల్లో ఒక్కటైనా గద్వాల మున్సిపాల్టీలో డిజిటల్ మాస్టర్ సర్వే చేయడం కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. చిత్రాలతో విభాగాల వారీగా సేకరించి బేస్ మ్యాప్‌లు తయారు చేస్తారన్నారు. కార్యక్రమంలో అధికారులు రమేశ్‌బాబు, దశరథం, కుర్మన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

గద్వాల అర్బన్, అక్టోబర్ 29 : జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో ఎస్పీ తోట శ్రీనివాసరావుతోపాటు వివిధ శాఖల అధికారులతో కలిసి రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.

కలెక్టర్‌కు కౌన్సిలర్ల వినతి

గద్వాల టౌన్, అక్టోబర్ 29 : లబ్ధిదారులకు వెంటనే డబుల్‌బెడ్రూం ఇండ్లను కేటాయించాలని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ తోపాటు కౌన్సిలర్లు మంగళవారం కలెక్టర్ సంతోష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గతంలో లక్కీడిప్ ద్వారా కేటాయించబడిన వారికే ఇండ్లను కేటాయించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు.

అదనపు కలెక్టర్‌గా వెంకటేశ్వర్లు

వనపర్తి టౌన్, అక్టోబర్ 29 : వనపర్తి అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా వెంకటేశ్వర్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శివ నగేశ్ మెదక్‌కు బదిలీపై వెళ్లారు. మెదక్‌లో పనిచేసిన వెంకటేశ్వర్లు వనపర్తికి వచ్చారు. అనంతరం వెంకటేశ్వర్లు కలెక్టర్ ఆదర్శ్ సురభి మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **MOHAMMED MOIZUDDIN FATHER OF JUVERIYA FIRDOUSE HAJIRA** (Minor) R/o H.No. 5-6-23/B/2, Shiva Shakti Nagar, Mahbubnagar Town & District, T.G. 509001 old name is **JUVERIYA FIRDOUSE** D/o **MOHAMMED MOIZUDDIN.** I have changed my daughter name as **JUVERIYA FIRDOUS HAJIRA** D/o **MOHAMMED MOIZUDDIN.** (New Name)

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

దొడగుంటపల్లి నుంచి నిరసన సదస్సుకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

రేవల్లి నుంచి తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌కు స్వాగతం పలుకుతున్న కొత్తకోట నాయకులు

సదస్సుకు తరలిన గులాబీదళం

గోపాల్‌పేట, అక్టోబర్ 29 : వనపర్తిలో మంగళవారం నిర్వహించిన రైతు నిరసన సదస్సుకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. తరలిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాలరాజు, మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ హర్యానాయక్, సింగిల్ విండో వైస్ చైర్మన్ రాములు, రైతుబంధు మాజీ మండలాధ్యక్షుడు తిరుపతి యాదవ్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ మతీన్, మాజీ సర్పంచులు శ్రీనివాసులు, వెంకటయ్య, నాయకులు తిరుపతిరెడ్డి, రాజేశ్‌గౌడ్, మన్యంనాయక్, శివకుమార్, కాశీనాథ్, మల్లయ్య, రవి, రాజు, రాములు, నాగరాజు, కృష్ణారావు, లచ్చగౌడ్, గోపాల్, శ్రీనివాసులు, శేఖర్, కృష్ణయ్య, మహేశ్, వెంకటయ్య, రాజేశ్, శేషిరెడ్డి, శ్రీధర్‌రావు, లాలునాయక్, వెంకటయ్య గౌడ్ లక్ష్మారెడ్డి, శివ, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

గోపాల్‌పేట నుంచి సదస్సుకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు, రైతులు

పెద్దమందడి నుంచి..

పెద్దమందడి, అక్టోబర్ 29 : రైతు నిరసన సదస్సుకు పెద్దమందడి మండలం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బస్సులు, ఆటోలు, బైక్‌లు, కార్లపై తరలివెళ్లినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.

రేవల్లి నుంచి..

రేవల్లి, అక్టోబర్ 81 : రైతు నిరసన సదస్సుకు రేవల్లి మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు, ప్రజలు భారీగా తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో మాజీ జెడ్పీటీసీ భీమయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీశైలం యాదవ్, నాయకులు శివరాంరెడ్డి, కుర్మయ్య, కృష్ణారెడ్డి, చిన్న భీమయ్య, నారాయణరెడ్డి, సుధాకర్ డ్డి, నాగిరెడ్డి, శివ, భాస్కర్‌రెడ్డి, నిరంజన్, స్వామి, జనార్దన్‌రెడ్డి ఉన్నారు.

పెబ్బేరు నుంచి..

పెబ్బేరు, అక్టోబర్ 29 : వనపర్తిలో రైతు నిరసన సదస్సుకు పెబ్బేరు మండలం నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాములు, పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి కార్యకర్తలను సమన్వయ పరిచారు.

పాన్‌గల్ నుంచి..

పాన్‌గల్, అక్టోబర్ 29 : మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ లక్ష్మి ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలనుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు వాహనాల్లో రైతు నిరసన సదస్సుకు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.

మాజీ మంత్రులకు ఘన స్వాగతం

మదనాపురం, అక్టోబర్ 29 : వనపర్తిలో నిర్వహించిన రైతు నిరసన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరయ్యేందుకు వెళ్తున్న మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్‌కు కొత్తకోటలో మంగళవారం ఘన స్వాగతం లభించింది. మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేశ్, మున్సిపల్ చైర్పర్సన్ సుకేశిని విశ్వేశ్వర్, మాజీ సీడీసీ చైర్మన్ చెన్నకేశవ డ్డి, దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతి, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు శ్రీనుజీ మాజీ మంత్రులకు స్వాగతం పలికి సత్కరించారు.

పెబ్బేరు నుంచి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తరలివెళ్లిన వారిలో బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య నాయుడు, రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ ఫ్యాక్టరీపై అధికారులను కలిసిన ప్రజలు

రాజోళి, అక్టోబర్ 29 : మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీపై మండల అధికారులను మూడు గ్రామాల ప్రజలు కలిసి సమస్యను విన్నవించుకున్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో గ్రామాల్లో కాలుష్యం పెరిగి ఆరోగ్య, భూ సమస్యలు వస్తాయని చిన్నధన్వాడ, పెద్దధన్వాడ, మాన్‌దొడ్డి గ్రామాల ప్రజలు అధికారులకు విన్నవించారు. ఈ సమస్యపై గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తూ కంపెనీ ఏర్పాటును అడ్డుకునేందుకు ప్రజలు సిద్ధవుతున్నారు.

పోలీసుల తనిఖీలు

వనపర్తి టౌన్, అక్టోబర్ 29 : జిల్లా కేంద్రంలో ఎస్సై హరిప్రసాద్ మంగళవారం వాహనాల తనిఖీలు చేపట్టారు. పోలీస్ వ్యవస్థ ద్వారా డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల అదుపు కోసం నార్కోటిక్‌లో భాగంగా పోలీస్ జాగిలాలతో తనిఖీలు చేశారు. కొత్త బస్టాండ్, తాళ్ల చెరువు, నల్ల చెరువు ప్రాంతాల్లో జాగిలాలతో పరిశీలించారు.

పశువైద్య శిబిరం విజయవంతం

రాజోలి, అక్టోబర్ 29 : రాజోళిలో పశువైద్యాధికారి పుష్పలత ఆధ్వర్యంలో నిర్వహించిన గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఎదకు రాని 12 పశువులకు, గర్భకోశ వ్యాధి ఉన్న 8 పశువులకు చికిత్సలు నిర్వహించారు. అదే విధంగా 98 ఎద్దులు, 146 గేదెలకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. అనంతరం రైతులకు గడ్డి విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది లతీఫ్, బుచ్చమ్మ, కార్తీక్, కృష్ణ, సుజాతమ్మ, గోపాలమిత్రలు సురేశ్, లక్ష్మన్న, రాఘవేంద్ర, పాడి రైతులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

ఎర్రవల్లి చౌరస్తా, అక్టోబర్ 29 : ఎర్రవల్లి మండలంలోని దువాస్‌పల్లి గ్రామంలో మంగళవారం డీపీఆర్‌వో అరీఫుద్దీన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు పంటల సాగుపై రైతులకు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు రాహుల్, కేశవులు, భూపతి, కవిత, స్వామి, రమాదేవి, హజ్రత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు, జేసీబీ పట్టివేత

పెద్దమందడి, అక్టోబర్ 29 : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, జేసీబీని వనపర్తి సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం అర్ధరాత్రి మండలంలోని మణిగిల్ల శివారులోని బుగ్గపల్లి తండాలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించి 3 ట్రాక్టర్లు, జేసీబీని స్వాధీనం చేసుకొని యజమానులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

గద్వాల అర్బన్, అక్టోబర్ 29 : మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు హన్మంత్ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో మధ్యాహ్న భోజన పథకం వర్కర్లతో కలిసి అధికారులకు వినతిపత్రం అందజేశారు.

అమెరికా నిర్బంధాన్ని ఖండించాలి

గట్టు, అక్టోబర్ 29 : క్యూబాపై అమెరికా నిర్బంధాన్ని ఖండించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ కోరారు. సీఐటీయూ అఖిలభారత కమిటీ పిలుపుమేరకు స్థానిక బస్టాండ్‌లో క్యూబాకు సంఘీభావంగా ప్లకార్డులు ప్రదర్శించారు.

బాధ్యతలు చేపట్టిన ఉపాధ్యాయులు

వడ్డేపల్లి, అక్టోబర్ 29 : వడ్డేపల్లి కేజీబీవీలో పలువురు ఉపాధ్యాయులు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సృజన, నీలవేణి, సుల్తానా బాధ్యతలు చేపట్టినట్లు ప్రత్యేకాధికారి పద్మ తెలిపారు.

ధన్వంతరి జయంతి

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 29 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో మంగళవారం నాయీ బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నేవీకి యువకుడి ఎంపిక

ధరూరు, అక్టోబర్ 29 : నావికాదళానికి మండలంలోని అల్లపాడుకు చెందిన శ్రీహరి ఎంపిక అయ్యాడు. మాజీ సర్పంచ్ ఈరన్నగౌడ్, ప్రతాప్‌గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ శ్రీహరిని అభినందించారు.

పేదలకు వరం కల్యాణలక్ష్మి

కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల, అక్టోబర్ 29 : పేదింటి ఆడబిడ్డలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కృష్ణమోహన్ డ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో కేటిదొడ్డి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 204 లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ధరూర్ మండలం కోతులగిద్దకు చెందిన గోవిందమ్మకు మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.75వేల ఎల్‌లోసీని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, బండారి భాస్కర్, రామన్ గౌడ్, రమేశ్‌నాయుడు, రాజశేఖర్, రఘుకుమార్‌శెట్టి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

ధరూరు, అక్టోబర్ 29 : పాగుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాగర్ దొడ్డి వెంకట్రాంరెడ్డి తండ్రి లక్ష్మీరెడ్డి కుటుంబాన్ని మంగళవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ డ్డి పరామర్శించారు.

కష్టపడితేనే ఉన్నత లక్ష్యాలు సాధ్యం

విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కవితాదేవి

గద్వాల టౌన్, అక్టోబర్ 29 : కష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలు సాధించగలమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కవితాడేవి అన్నారు. ప్రపంచ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గరువులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని పాఠశాలకు, గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

శాంతినగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

వడ్డేపల్లి, అక్టోబర్ 29 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గస భ్యుడు వెంకటేశ్ తెలిపారు. మంగళవారం శాంతినగర్ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు దాదాపు రూ7,500 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్స్‌ను విడుదల చేయకుండా పెండింగ్‌లో ఉంచి విద్యార్థుల భవిష్యత్‌తో ప్రభుత్వం ఆటలాడుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మురళి, రాము, సురేశ్, జుబేర్, శివ, పవన్‌కల్యాణ్‌తోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

గద్వాల టౌన్, అక్టోబర్ 29 : బ్యాంకుల ద్వారా అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని మెప్మా రాష్ట్ర మిషన్ కోఆర్డినేటర్ రష్మితా డ్డి సూచించారు. మెప్మా అధికారులతో కలిసి మంగళవారం జిల్లా కేంద్రంలో మహిళా శక్తి కింద ఏర్పాటు చేసిన వివిధ వ్యాపార యూనిట్లను ఆమె పరిశీలించారు. వ్యాపార పెట్టుబడి, లాభ నష్టాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం వల్ల రుణ పరిమితి పెరుగి తిరిగి రుణం మరింత తీసుకునేందుకు అవకాశముంటుందన్నారు. ఆమె వెంట మెప్మా అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీకర్, శిరీష, నిజాముద్దీన్, మహాలక్ష్మి, తిమ్మన్న తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు విద్యార్థుల ఎంపిక

గోల్డ్‌మెడల్ సాధించిన మూగ, చెవిటి విద్యార్థులు

వనపర్తి, అక్టోబర్ 29(నమస్తే తెలంగాణ) : డిసెంబర్ 1,2,3 తేదీలో ఉత్తరప్రదేశ్‌లోని గాజియాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి యోగా పోటీలకు వనపర్తి విద్యార్థులు ఎంపిక అయ్యారని వనపర్తి యోగా కోచ్ దండు సుగుణ తెలిపారు. అయితే హైదరాబాద్‌లోని బేగంపేటలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సాయిబాబా, జ్యోతి, కృపాకర్, సతీశ్, రాంరెడ్డి ఆధ్వర్యంలో యోగా పోటీలు జరగగా ఇందులో 100మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో వనపర్తి విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబర్చారని సుగుణ తెలిపారు. ఓహెచ్ ఏ విభాగంలో అండర్-20 విభాగంలో గిరినందన్ (9వ తరగతి), జగదీశ్,(ఎంబీఏ విద్యార్థి), ఓహెచ్ బీ విభాగంలో ముకుందలు యోగా పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. ఈ పోటీలు కేవలం మూగ, చెవిటి విద్యార్థులకు మాత్రమే నిర్వహించడం జరిగిందని, ఇవే పోటీలు జాతీయ స్థాయిలో ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్నాయని సుగుణ తెలిపారు.

ఓటర్ జాబితా పకడ్బందీగా రూపొందించాలి

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, అక్టోబర్ 29 : 18ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడీవోసీలోని తన చాంబర్‌లో ముసాయిదా ఓటరు జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 9,10 తేదీల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్‌లో అన్ని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలు అందుబాటులో ఉంటారని, నూతన ఓటర్ల నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏవో వీరభద్రప్ప, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

అయిజ, అక్టోబర్ 29 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ జ్యోతి మున్సిపల్ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ఇంటింటి సర్వేపై సమీక్ష చేశారు. నవంబర్ 4నుంచి 17వ తేదీ వరకు చేపట్టనున్న ఇంటింటి సర్వేలో ఎమ్యూనేటర్లు ప్రతి ఇంటికీ వెళ్లి కుటుంబంలోని వివరాలను పూర్తిగా తెలుసుకుని నమోదు చేయాలన్నారు. సర్వేను పారదర్శకంగా చేపట్టేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను సిద్ధం చేయాలని మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డికి సూచించారు. సమావేశంలో ఏఈ రాజశేఖర్, మున్సిపల్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

ధరూరు, అక్టోబర్ 29 : ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో మౌలిక సౌకర్యాలను కల్పించాలని మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ డ్డి అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణను కోరారు. మంగళవారం అడిషనల్ కలెక్టర్‌ను గ్రామస్తులతో కలిసి కలిసి ర్యాలంపాడు పునరావాసం, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వివరించారు.

ఎల్ వోసీ అందజేత

ఆత్మకూరు, అక్టోబర్ 29 : పట్టణంలోని 4వ